


# సిరి న్యూస్ భేష్

## సిరి దినపత్రికను చదివిన మదన్ రెడ్డి

వాస్తవికతను కళ్ళకు అద్దంలా ప్రచురితం చేస్తూ.. దినదినం నవీకరణ పొందుతూ ప్రజా సమస్యలను ఎజెండాగా దూసుకుపోతున్న సిరి పత్రిక భేష్ అని నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం సిరి దినపత్రికలో ప్రచురితమైన కథనాన్ని ఆయన చదివారు. మరిన్ని విభిన్న కథనాలతో సిరి దినపత్రిక పత్రిక రంగంలో ముందుకు దూసుకుపోవాలని ఆయన ఆకాంక్షించారు.

కౌడిపల్లి (సిరి న్యూస్)


తెలుగు డైలీ డిజిటల్

# సిరి

...People Voice | www.siridaily.com

ఆదివారం, జనవరి 19, 2025 | సంపుటి-1 సంచిక-38 పేజీలు - 08

The Largest Readers Local Digital




# ప్రజల కోసం పనిచేసే ప్రజా ప్రభుత్వం

- సంక్షేమ పథకాలలో ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేదు
- పేదింటి మహిళలకు కళ్యాణలక్ష్మీ వరం
- ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ
- వడియారంలో కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ చేసిన మంత్రి

8

చేగుంట, జనవరి 18(సిరిన్యూస్) కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ పథకాలు పేదింటి మహిళలకు వరంలాంటిదని, ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వానిదని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం గ్రామగ్రామాన అధికారులు తిరుగుతున్నారని రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఈ నాలుగు సంక్షేమ పథకాలు ప్రభుత్వం ప్రజల్లోకి తీసుకొని లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

# కోతలు, ఎగవేతలే మిగిలాయి



## పేదలకు రేషన్ కార్డులు దూరం చేస్తున్న ప్రభుత్వం

- లక్షలాది లబ్దిదారులకు నష్టం చేస్తున్న ప్రభుత్వ ఉత్తర్వులు
- కోతలు పెడుతూ ప్రజలను మోసం చేయడం దుర్మార్గం
- క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయని సర్కార్
- ఆదాయం, భూ పరిమితిని పెంచిన బీఆర్ఎస్
- కులగణన సర్వే ప్రామాణికం సరియైంది కాదు
- సీఎం రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి హరీష్‌రావు బహిరంగ లేఖ


కొత్త ఆహార భద్రత కార్డుల (రేషన్ కార్డుల) జారీ విషయంలో ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల వల్ల లక్షలాది మంది తెలంగాణ లబ్దిదారులు నష్టపోతున్నారని బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు వాపోయారు. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపట్ల సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన బహిరంగ లేఖలో తీవ్రంగా విమర్శించారు. రేషన్ కార్డులు జారీ చేసే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కోతలు పెడుతూ, పేద ప్రజలను మోసం చేయాలని చూడటం దుర్మార్గమన్నారు. అభయహస్తం మేనిఫెస్టోలో అర్హులైన వారందరికి రేషన్ కార్డులు ఇస్తామని చెప్పి, ఇప్పుడు కొందరికే పరిమితం చేసే విధంగా నిబంధనలు రూపొందించి అమలు చేస్తుండటం మోసం చేయడమేనన్నారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి అధ్యయనం చేయకుండా, అర్హులైన వారికి ఎగనామం పెట్టే విధంగా ఉన్న నిబంధనలను, మీ వైఖరిని బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

(ప్రత్యేక ప్రతినిధి -సిరిన్యూస్)

వివరాలు 2లో

# అర్హులందరికీ పథకాలు అందిస్తాం

7



- ఇది నిరంతర ప్రక్రియ
- లబ్దిదారులు ఆందోళన చెందవద్దు
- వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి, తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి

అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తామని, ఇదొక నిరంతర ప్రక్రియ అని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం హైదరాబాద్ నుండి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

# తప్పులు లేకుండా జాబితా ఇవ్వాలి

- ఈనెల 20లోగా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలి..
- రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలి
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

8






- లక్షలాది లబ్ధిదారులకు నష్టం చేస్తున్న ప్రభుత్వ ఉత్తర్వులు
- కోతలు పెడుతూ ప్రజలను మోసం చేయడం దుర్మార్గం
- క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయని సర్కార్
- ఆదాయం, భూ పరిమితిని పెంచిన బీఆర్ఎస్
- కులగణన సర్వే ప్రామాణికం సరియైంది కాదు
- సీఎం రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి హరీష్‌రావు బహిరంగ లేఖ

# కోతలు, ఎగవేతలే మిగిలాయి

## పేదలకు రేషన్ కార్డులు దూరం చేస్తున్న ప్రభుత్వం

(ప్రత్యేక ప్రతినిధి - సిరిన్యూస్) కొత్త ఆహార భద్రత కార్డుల (రేషన్ కార్డుల) జారీ విషయంలో ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల వల్ల లక్షలాది మంది తెలంగాణ లబ్ధిదారులు నష్టపోతున్నారని బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు వాపోయారు. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపట్ల సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన బహిరంగ లేఖలో తీవ్రంగా విమర్శించారు. రేషన్ కార్డులు జారీ చేసే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కోతలు పెడుతూ, పేద ప్రజలను మోసం చేయాలని చూడటం దుర్మార్గమన్నారు. అభయ హస్తం మేనిఫెస్టోలో అర్హులైన వారందరికి రేషన్ కార్డులు ఇస్తామని చెప్పి, ఇప్పుడు కొందరికే పరిమితం చేసే విధంగా నిబంధనలు రూపొందించి అమలు చేస్తుండటం మోసం చేయడమేనన్నారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి అధ్యయనం చేయకుండా, అర్హులైన వారికి ఎగనామం పెట్టే విధంగా ఉన్న నిబంధనలను, మీ వైఖరిని బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 11న తెలంగాణ పౌరసరఫరాల శాఖ ఇచ్చిన మెమో నంబర్ 1784/CS.I-CCS/2024 ప్రకారం, కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను ప్రామాణికంగా తీసుంటున్నామని స్పష్టం చేశారు. అంతేకాదు, గతంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఇచ్చిన మెమో నంబర్ 653/A1/2014, పౌరసరఫరాల శాఖ మెమో నంబర్ 900/CS.I-CCS/2014లో ఇచ్చిన నిబంధనలను పాటిస్తామని తెలిపారు. పదేండ్ల క్రితం నాటి నిబంధనలను యధాతథంగా ఇప్పుడు అమలు చేయడం అంటే, లక్షల మంది అర్హుల్లో కోతలు విధించడమే. లబ్దిదారులకు మొండి చెయ్యి చూపడమేనన్నారు.

### ఆదాయం, భూపరిమితిని పెంచింది బీఆర్ఎస్సే...

అక్టోబర్ 10, 2014 నాటికి ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నిబంధనలను యధాతథంగా పాటిస్తే, లక్షల మంది నిరుపేదలు రేషన్ కార్డులు పొందేందుకు అనర్హులవుతారని గుర్తించి, కేసీఆర్ ప్రభుత్వం నిబంధనల్లో మార్పులు చేసిందని తెలిపారు. ఇందులో భాగంగా ఆదాయం, భూపరిమితిలో సడలింపులు చేస్తూ నవంబర్ 28, 2014 ఉత్తర్వులు జారీ చేసిందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆదాయ పరిమితి గ్రామీణంలో 60వేలు, పట్టణంలో 75వేలు ఉంటే, దాన్ని గ్రామీణంలో లక్షా 50వేలకు, పట్టణంలో 2.50 లక్షలకు పెంచింది. అదే విధంగా భూ పరిమితిని పెంచింది. మాగాణి రెండున్నర ఎకరాలు, మెట్ట 5ఎకరాలుగా ఉన్న పరిమితిని మాగాణి మూడున్నరకు, మెట్ట ఏడున్నర ఎకరాలకు పెంచడం జరిగిందని, తద్వారా లక్షల మంది నిరుపేదలకు రేషన్ కార్డు పొందే అర్హతను కేసీఆర్ ప్రభుత్వం కల్పించిందన్నారు.

### ప్రజాపాలన దరఖాస్తుల పరిస్థితి ఏమిటి?

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దరఖాస్తుల పేరిట డిసెంబర్ 28, 2023 నుంచి జనవరి 1, 2024 వరకు 1.25 కోట్ల దరఖాస్తులు స్వీకరించిందన్నారు. ఇందులో సుమారు 10 లక్షల మంది పైగా తమకు రేషన్ కార్డులు కావాలని కోరినట్లు సమాచారం ఉందన్నారు. కులగణన సర్వే ఆధారంగా కాకుండా ఈ దరఖాస్తుల ఆధారంగా రేషన్ కార్డులు మంజూరు చేసి, అత్యధిక పేద వర్గాలకు లబ్ధి చేకూర్చాలని ప్రభుత్వాన్ని హరీష్‌రావు డిమాండ్ చేశారు.

---

# కౌడిపల్లిలో దొంగల బీభత్సం

- రెండు ఇండ్లలో చోరీ
- నగదు ,బంగారం, వెండి ఆభరణాలు, ఓ స్కూటీ అపహరణ

**కౌడిపల్లి జనవరి 18( సిరి న్యూస్)** మండల కేంద్రమైన కౌడిపల్లి లో దొంగలు బీభత్సం సృష్టించారు. శుక్రవారం రాత్రి రెండు తాళ్లమేసి నా ఇండ్లలో గుర్తుతెలియని దుండగులు తాళాలు పగలగొట్టి నగదు, బంగారం వస్తువుల తో పాటు ఓ స్కూటీ అపహరించారు .గ్రామానికి చెందిన నసీరుద్దీన్ ఖాన్ ఈనెల 12వ తేదీన హైదరాబాద్ వాళ్ల తల్లిదండ్రుల వద్దకు కుటుంబ సభ్యులతో కలిసి ఇంటికి తాళం వేసి వెళ్లారు. తిరిగి శనివారం ఉదయం ఐదు గంటలకి ఇంటికి చేరుకోగానే తలుపులు తెరిచి ఉండి ఇల్లు చిందర వందరగా ఉండడంతో ఒక్కసారి షాక్‌కు గురయ్యారు. బీరువాలో ఉన్న నగదు రూ.1,58,000 ఇంట్లో ఉన్న హుండీలో సుమారు 50,000 రూపాయలు బంగారు, వెండి ఆభరణాలు, బంగారం వెండి నగల విలువ సుమారు నాలుగు లక్షల వరకు ఉంటుందని అలాగే రామయంపేట్ మండలం నర్సింగ్ గ్రామానికి చెందిన రాజు లావణ్య దంపతులు తమ స్వగ్రామంలో ఇంటి నిర్మాణం జరుగుతుండడంతో అక్కడికి వెళ్ళగా తాళం పాలకొట్టి అందులో ఉన్న బంగారు ఆభరణాలు దొంగిలించారు. అలాగే గ్రామానికి చెందిన డాక్టర్ ప్రభాకర్ ఆసుపత్రి పక్కన పార్కు చేసిన హోండా యాక్టివా స్కూటీని దుండగులు ఎత్తుకెళ్ళారు . దీంతో కౌడిపల్లి రామాలయం వీధి ఒక్కసారిగా ఉలిక్కిపడింది.ఘటన స్థలానికి క్లూస్టిక్ చేరుకుని పరిశీలించారు. నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి చేరుకుని ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ మేరకు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు




# సిపిఆర్ చేసి పసిపాపను కాపాడిన 108 సిబ్బంది

**మెదక్, జనవరి 18 సిరి న్యూస్:** అప్పుడే పుట్టిన బిడ్డకు 108 సిబ్బంది సి పి ఆర్ చేసి ప్రాణాలు కాపాడిన ఘటన మెదక్ లో శనివారం చోటు చేసుకుంది.వివరాలు కెళ్తే ప్రభుత్వ ఆసుపత్రిలో పుట్టిన పాప ఊపిరి ఆడక ఇబ్బంది పడింది. దీంతో 108 వాహనంలో నీలోఫర్ ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గం మధ్యలో గుండె ఆగిపోయింది. అంబులెన్స్ టెక్నీషియన్ రాజు వెంటనే పాపకు సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడారు. అనంతరం హైదరాబాద్ ఆసుపత్రిలో చేర్పించారు ప్రస్తుతం పాప ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు.



# నారాయణఖేడ్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా..

**అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పట్లోల సంజీవరెడ్డి**



**నారాయణఖేడ్, జనవరి 18(సిరి న్యూస్):** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలో శనివారం టి.యు.ఐ.ఎఫ్. డి.సి ద్వారా మంజూరైన రూ.50 లక్షల నిధులతో పాత డి.ఎస్.పి కార్యాలయం నుండి 3_4_9 వార్డులలో మరియు సాయిబాబా మందిరం నూతన సీసీ రోడ్ల మురికి కాలువల నిర్మాణ పనులకు "ఖేడ్" ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపెడతానన్నారు. గత బిఆర్ఎస్ పాలకుల నిర్లక్ష్యం వలన నారాయణఖేడ్ పట్టణాం అభివృద్ధికి నోచుకో లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నారాయణఖేడ్ పట్టణాఎన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి ప్రతి కాలనీలో సిసి రోడ్లు మరియు డ్రైనేజీ కాలువలను నిర్మిస్తామని ఎమ్మెల్యే అన్నారు. "ఖేడ్" పట్టణంలో తాగునీటి సమస్య లేకుండా చేస్తామని అన్నారు, మున్సిపల్ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మునిసిపల్ కమిషనర్ జగ్జీవన్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కర్, వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, వివేకానంద, రాజేష్, మాజీద్, నర్సింలు, హనుమాన్లు, సద్దాం, రామకృష్ణ, కౌన్సిలర్లు, ఈశ్వరప్ప, వీరన్న, వెంకటేష్, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి కొమరవెల్లి జాతర ప్రారంభం




**సిద్దిపేట, జనవరి 18 (సిరి న్యూస్):** కోరిన కోర్కెలు తీర్చి భక్తులకు కొంగు బంగారమైన కొమురవెల్లి మల్లన్న జాతర ఈ నెల 19 నుంచి ప్రారంభం కానుంది. తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి వేలాదిగా ఈ జాతరకు తరలివస్తారు. సంక్రాంతి తర్వాత వచ్చే ఆదివారం మొదలుకొని ఉగాదికి ముందు వచ్చే ఆదివారం ముగుస్తుంది. సుమారు రెండున్నర నెలల పాటు కొనసాగుతుంది.ప్రతి ఆదివారం విశేష కార్యక్రమాలు నిర్వహిస్తారు. భక్తులు బోనాలతో ఆలయానికి వెళ్లి స్వామి, అమ్మవార్లకు నైవేద్యంగా సమర్పిస్తారు. పట్నం వేసి కల్యాణం జరిపించి మొక్కు తీర్చుకుంటారు.

## పెండింగ్ బిల్లులను అందజేసిన ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి



**నారాయణఖేడ్, జనవరి 18 (సిరి న్యూస్):** నారాయణఖేడ్ నియోజకవర్గం లోని విజయ డైరీ పాలసేకరణ కేంద్రం సభ్యులు గత కొన్ని నెలలుగా వారికి పెండింగ్ బిల్లులను రాకపోవడంతో ఈ విషయాన్ని నారాయణఖేడ్ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి దృష్టికి విజయ డైరీ కేంద్రం సభ్యులు తీసుకువెళ్లడంతో వారు ఈ విషయాన్ని విజయ డైరీ చైర్మన్ అనిత రెడ్డి, ఎండి, దృష్టికి తీసుకెళ్లి పెండింగ్ బిల్లులను ఇప్పించడం జరిగింది.ఎమ్మెల్యేతోపాటు భోజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, జీవన్ సెట్ తదితరులు పాల్గొన్నారు.

## గణిత ఉపాధ్యాయుడిగా కలెక్టర్ రాహుల్ రాజ్



**చేగుంట, జనవరి 18 సిరి న్యూస్:** మెదక్ జిల్లా చేగుంట మండల పరిధిలోని వడియారం ప్రభుత్వ పాఠశాలలోమెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలు చదువుతున్న పదవ తరగతి విద్యార్థి విద్యార్థులకు ప్రత్యేక తరగతులపై ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు తరగతి గదిలో ఉపాధ్యాయులుగా మారి బ్లాక్ బోర్డుపై గణితంపై పలు ప్రశ్నలు వేసి విద్యార్థులతో జవాబు రాబట్టారు. విద్యార్థులు పాఠశాలలో ఏకాగ్రతతో చదివి పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులను కోరారు,

## సగర సంగం క్యాలెండరు ఆవిష్కరణ



రామాయంపేట, జనవరి 18 (సిరి న్యూస్): సగర సంఘం ఆధ్వర్యంలో 2025 సంవత్సరానికి సంబంధించిన సంఘం క్యాలెండర్ ను శనివారం ఆవిష్కరించడం జరిగింది. ఈ క్యాలెండర్ను జిల్లా అధ్యక్షుడు సాయిలు సగర ఆధ్వర్యంలో అప్పాజీ పల్లి లో సాగర సంగం నాయకుల సమక్షంలో ఆవిష్కరించడం జరిగింది. సంఘం అభివృద్ధికి తాము కట్టుబడి ఉంటామని క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న సంఘం నాయకులు తెలిపారు.

## కౌడిపల్లిలో దొంగల బీభత్సం

కౌడిపల్లి, జనవరి 18(సిరి న్యూస్): కౌడిపల్లి మండల కేంద్రంలో దొంగలు బీభత్సం సృష్టించారు. శుక్రవారం రాత్రి రెండు తాళ్లమేసిన ఇండ్లలో తాళాలు పగలగొట్టి భారీగా నగదు, బంగారం తో పాటు ఓ స్కూటీ అపహరించారు .ఘటన స్థలానికి క్లూస్టిక్ చేరుకుని పరిశీలిస్తున్నారు. నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

## ఎన్టీఆర్ తెలుగువారికి చిరస్మరణీయుడు



**గజ్వేల్, జనవరి 18 (సిరి న్యూస్) :** మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తెలుగువారికి చిరస్మరణీయుడు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయిని యాదగిరి, వేముల వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం ఎన్ టీ రామారావు వర్ధంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ చేసిన సేవలు మరువలేనివి అని, సామాజిక విప్లవానికి నాందివేసిన మహానేత ఎన్టీఆర్ అని అన్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యం, చేనేత వస్త్రాల పంపిణీ వంటి కార్యక్రమాల ద్వారా ఎంతో మంది పేదల కుటుంబాలలో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు, అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఎన్టీఆర్ జయంతి, వర్ధంతి అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు నల్ల రాము, చింత శ్రీనివాస్, వెంకట నరసింహారెడ్డి, నర్సింగరావు, వేముల వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, రాచకొండ శ్రీనివాస్ మట్టయ్య చౌదరి, వేణు గోపాల్ రావు,నారాయణస్వామి, బుజ్జి, మోచే ప్రభాకర్ పాల్గొన్నారు

## ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి నివాసానికి మల్లికార్జున్ అప్పాజీ





**నారాయణఖేడ్, జనవరి 18(సిరి న్యూస్):** నారాయణఖేడ్, పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో శనివారం కర్ణాటక రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీశ్రీశ్రీ మల్లికార్జున్ అప్పాజీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రజలకు అప్పాజీ ఆశీర్వాదం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అప్పాజీ మన నారాయణఖేడ్ నియోజకవర్గానికి రావడం ఎంతో సంతోషంగా ఉందని వారి ఆశీస్సులు మన నారాయణఖేడ్ నియోజకఎన్టీఆర్ తెలుగువారికి చిరస్మరణీయుడు గజ్వేల్ లో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి వర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆయన దర్శనం మహాభాగ్యం అని అన్నారు. ఇంత అర్ధరాత్రి అయినా అప్పాజీ కోసం భారీ ఎత్తున ప్రజలు వేచి ఉన్నందుకు ప్రజలకు యువకులకు నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే దంపతులు పట్లోళ్ల అనుపమ, సంజీవరెడ్డి, పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సుధాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల లోకేష్ రెడ్డి, యువ నాయకులు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు పాల్గొని అప్పాజీ గారికి ప్రత్యేక పూజలు నిర్వహించరు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గం లోని అప్పాజీ భక్తులు మరియు ఎమ్మెల్యే అభిమానులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని అప్పాజీ ఆశీర్వాదం తీసుకున్నారు.

### 21 నుంచి అభివృద్ధి పనులకు

# ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు



- పురపాలికల అభివృద్ధిపై సమీక్షించిన ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్ చెరు, జనవరి 18, సిరి న్యూస్:** పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని బొల్లారం, తెల్లాపూర్, అమీన్పూర్ మున్సిపాలిటీల పరిధిలో ఈ నెల 21, 22, 23 తేదీలలో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం పటాన్చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఆయా మున్సిపాలిటీల చైర్మన్లు, కమిషనర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెలాఖరులో మున్సిపాలిటీల పాలకవర్గాల గడువు ముగియనున్న నేపథ్యంలో.. పూర్తిచేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడంతో పాటు.. నూతన పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని తెలిపారు. వీటితోపాటు జలమండలి ద్వారా చేపట్టిన నూతన రిజర్వాయర్లను ప్రారంభించడంతోపాటు ఇంటింటికి రక్షిత మంచినీరు పంపిణీ ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, మున్సిపల్ కమిషనర్లు, జలమండలి జిఎం సుబ్బారాయుడు, అధికారులు పాల్గొన్నారు.

# రేణుక మాత ఆలయంలో చోరీ



**రామాయంపేట, జనవరి 18 (సిరి న్యూస్):** రామయంపేట పట్టణంలోని రేణుక మాత ఆలయంలో చోరీ జరిగింది. శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ఆలయ ముఖద్వారం తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. గుడిలో ఉన్న ఉండిని ఎత్తుకెళ్లి ధ్వంసం చేసి పడేయడం జరిగింది. విషయాన్ని గౌడ సంఘం నాయకులు రామాయంపేట ఎస్సై బాలరాజుకు తెలుపగా అయినా ఘటన స్థలం చేరుకొని సీసీ ఫుటేజీ పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

### విజేతలకు బహుమతుల ప్రదానం

### 18వ వార్డ్ లో ఒక కూడలికి పంచముఖ చౌరస్తాగా నామకరణం




**గజ్వేల్, జనవరి 18 (సిరి న్యూస్):** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లోని 18 వ వార్డులో శనివారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఐదు దారులు ఒకే చోట కలిసిన కూడలికి పంచముఖ చౌరస్తాగా నామకరణం చేసి అక్కడ బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక 18 వ వార్డు మహిళలకు మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్సీ సంతోష్ గుప్త ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్, లయన్స్ క్లబ్, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సౌజన్యంతో ముగ్గుల పోటీల కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి మెదక్ జిల్లాఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మున్సిపల్ కమీషనర్ గోల్కొండ నర్సయ్య, ఎన్సీ సంతోష్ గుప్తా, పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాజారాం తదితరులు మాట్లాడుతూ 18 వ వార్డులో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం సమీపంలో ఐదు దారులు కలిసిన చోటు ను పంచముఖ చౌరస్తాగా నామకరణం చేయడం అభినందనీయం అన్నారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురోహితులు శేషం శ్రీనివాస చార్యులు, కొండపోచమ్మ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఉపేందర్ రెడ్డి,నేతి శ్రీనివాస్, కైలాస ప్రభాకర్, నాయకులు నర్సింగ రావు, ఆకుల దేవేందర్, అమరేందర్ రావు,మల్లేశం గౌడ్, వాసు, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు లక్ష్మీ, మహిళా శిశు సంక్షేమ శాఖ గజ్వేల్ మండల సూపర్వైజర్ డాక్టర్ భవాని, డిగ్రీ కళాశాల గజ్వేల్ లెక్చరర్,ఎన్సిసి క్యాంప్ కమాండర్, సుజాత టీచర్, గజ్వేల్, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు అభినందించిన కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి

**గజ్వేల్, జనవరి 18(సిరి న్యూస్):** రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో టెక్నికల్ రెఫ్రెషర్ కోర్స్ 16, 17 వ తేదీలలో మేడ్చల్ జిల్లా, బాచుపల్లిలోని కాసాని కబడ్డీ అకాడమీ లో నిర్వహించడం జరిగింది. ఈ కోర్సుకి సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ తరపున నలుగురిని ఎంపిక చేసి పంపించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ పెద్దలు జగదీశ్వర్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి మద్ది మహేందర్ రెడ్డి, వారికి రిప్రెషర్ కోర్సు సర్టిఫికెట్లను అందించడం జరిగింది. రాష్ట్రస్థాయిలో జరిగే కబడ్డీ పోటీలకు వీరిని రెఫరీలుగా తీసుకోవడం జరుగుతుందని తెలపడం జరిగింది. ఈ టెక్నికల్ రెఫరీస్ రిప్రెషర్ కోర్సు పూర్తి చేసిన గద్దెల రమేష్, సిహెచ్ మహేష్, కే.సంపత్ లను సిద్దిపేట జిల్లా కమిటీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సి. సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శి కుంటర్ల శివకుమార్ అభినందించడం జరిగింది.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**రామచంద్రపురం, జనవరి 18 సిరి న్యూస్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తామంతా నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తున్నామని, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేద బడుగు బలహీన వర్గాల వారికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నామని పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్అన్నారు. శనివారం కాట శ్రీనివాస్ గౌడ్ నివాసంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాటా మాట్లాడుతూ కష్టకాలంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొంది, అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్న పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలకు చెక్కులు పంపిణీ చేశామన్నారు .



# భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి

### డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



**రామయంపేట, జనవరి 18(సిరి న్యూస్):** భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ పిలుపు నిచ్చారు. డిబిఎఫ్ చేపట్టిన 75 ఏళ్ళ భారత రాజ్యాంగ ఉత్సవాలలో బాగంగా శనివారంనాడు రామాయంపేట లో భారత రాజ్యాంగ పరిరక్షణ సదస్సు జరిగింది. ఈ సదస్సులో శంకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం లోని స్వేచ్ఛ, సమానత్వం సొదరబావాన్ని మనువాదులు జీర్ణించుకొలేక అంబేద్కర్ పై,భారత రాజ్యంగం పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. సమాన హక్కులను కల్పించిన రాజ్యాంగాన్ని క్షించుకోవాలన్నారు. అర్హులైన పేదలందరికి రేషన్ కార్డులను అందించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఉపాధి హమిని 20 రోజుల పనిదినాలను షరతు ఎత్తివేయాలన్నారు.అదే విధంగా ఎకరం లోపు భూమి వున్న రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరొసాను అమలు చేయలన్నారు.అంబేద్కర్ ను ఆవమానపరిచిన కేంద్ర మంత్రి అమిత షాను బర్తరఫ్ చేయా లన్నారు. బేకరీ చంద్రం, మనుబోతు నరేష్, బ్యాగరిరాజు, గట్టు ప్రశాంత్, తోటమీది చంద్రం, శివ ప్రసాద్, బైండ్ల మంజుల, బండారి యాదగిరి, చాతిరి పరుశరాములు, కట్ట రాజు, యువకులు స్వామి నరేష్రైతులు మరియమ్మ కమలమ్మ కనకవ్వ రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్షలు

సంగారెడ్డి, జనవరి 18 సిరి న్యూస్ః జవహర్ నవోదయ విద్యాలయం నందు ఆరో తరగతిలో ప్రవేశానికి శనివారం నిర్వహించిన పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. 12 పరీక్షా కేంద్రాల్లో ప్రవేశ పరీక్ష జరిగింది. మొత్తం విద్యార్థుల 2626 దరఖాస్తు చేసుకోగా..1613 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు.

# మహిళలు క్యాబ్ డ్రైవర్లు గా రాణించాలి





- మహిళలు 30 రోజుల్లో కార్ డ్రైవింగ్ నేర్చుకోవడం గర్వించదగ్గ విషయం
- రోడ్డు భద్రత ప్రమాణాలు పాటిస్తూ డ్రైవింగ్ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి
- శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ తో ప్రభుత్వ పథకాల ప్రయోజనం పొందే అవకాశం
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి, జనవరి 18( సిరి న్యూస్ ):** మహిళలు 30 రోజుల్లో డ్రైవింగ్ శిక్షణ పూర్తి చేసుకొని పురుషులకు తామేమి తక్కువ కాదని నిరూపించారని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఎస్బిఐ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఎంపిక చేసిన మహిళలకు 30 రోజులపాటు కార్ డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన మహిళలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. సాధారణంగా డ్రైవింగ్ వృత్తిలో పురుషులే ఎక్కువగా ఉంటారని కానీ ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలు కూడా ఈ రంగంలో ఉపాధి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. మహిళలు కార్ డ్రైవింగ్ తో మహిళా ఉద్యోగులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. సంగారెడ్డి జిల్లా నుండి హైదరాబాదులోని హైటెక్ సిటీ ప్రాంతానికి చేరువలో ఉండడంతో ప్రతిరోజు ఎంతో మంది మహిళా ఉద్యోగులు హైదరాబాద్ కు రాకపోకలు సాగిస్తుంటారని ,అలాంటి వారికి మహిళా క్యాబ్ డ్రైవర్లు అందుబాటులోకి వేస్తే ఎంతో ప్రయోజనం కలుగుతుంది అన్నారు. మహిళలు శిక్షణ పొందడంతో సరిపెట్టుకోకుండా లెర్నింగ్ లైసెన్స్ తో పాటు ,శాశ్వత లైసెన్స్ కూడా తీసుకొవలనిసూచించారు . ఇంకా శిక్షణ నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలన్నారు. మహిళలు శాశ్వత లైసెన్స్ పొందితే ప్రభుత్వ స్వయం ఉపాధి పథకాల ద్వారా ప్రయోజనం పొందే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా 30 రోజులు శిక్షణ ముగించుకున్న 33 మంది మహిళలకు సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. కలెక్టర్ వల్లూరు క్రాంతి పాత డిఆర్డిఏ కార్యాలయం నుండి తన క్యాంపు కార్యాలయం వరకు స్వయం ఉపాధి పథకం కింద శిక్షణ పొందిన మహిళ డ్రైవర్ కారు నడుపుతుండగా అందులో కూర్చొని క్యాంప్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఎం జయశ్రీ, శిక్షణ కో ఆర్డినేటర్ కె శివశంకర్,ట్రైనర్ రామమూర్తి ,P నర్సింలు,రవిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



**కొల్చారం, జనవరి 18 సిరి న్యూస్:** మండల పరిధిలోని వరిగుంతంలో, కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో శనివారం నాడు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి సభ్యురాలు. ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్.అఖిలపక్షాల నాయకుల తోపాటు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎస్సై మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లు. అమాయక ప్రజలను మోసం చేయడానికి. వివిధ రూపాల్లో ఫోన్ చేసి. ఓటిపి నెంబర్ చెప్పాలని. మీకు బంపర్ ప్రైస్ వచ్చిందని. మోసం చేసేందుకు ఏవే ఏ మాటలు చెప్పినా.. ఎవరికి కూడా ఓటీపీ నెంబర్ ను షేర్ చేయవద్దని.. ఇలాంటి మోసాలు చాలా జరుగుతున్నాయని. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో సైబర్. నేరాలపై అవగాహన కల్పిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన అన్నారు

# అన్నప్రసాద వితరణ



**కౌడిపల్లి, జనవరి 18 (సిరి న్యూస్):** మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని శ్రీ బాల వీర హనుమాన్ ఆలయం వద్ద శనివారం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామ పురోహితులు దేశాయిపేట మెట్టురాముల శర్మ ఆలయంలో ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకం ,చందన అలంకరణ ,హారతి ,తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాధన అందజేశారు . గ్రామం తో పాటు పరిసర గ్రామాల భజన భక్తులు ఆలయంలో భజనలు చేశారు. ఈ సందర్భంగా పురోహితులు మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ అన్ని దానాల్లో కన్నా అన్నదానం మిన్న అని అన్నదానం చేస్తే సకలం శుభం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ కూరగాయలకు స్టాల్స్, స్టోరేజీ కల్పించాలి

### యువ రైతు శ్రీనివాస్



**చిలిపిచేడ్ జనవరి 18 (సిరి న్యూస్):** మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండల కేంద్రంలో గల తనకున్న అరెకరం పొలంలో యువరైతు శ్రీనివాస్ సేంద్రీయ పద్ధతిలో కూరగాయలను పండిస్తూ జీవనం సాగిస్తున్నారు. ప్రస్తుతం సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేస్తున్నందుకు ఆనందంగా ఉన్నప్పటికీ ఎటువంటి గిడ్డంగులు స్టోరేజీ సౌకర్యాలు లేనందుకు బాధగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరోగ్య కరమైన జీవనానికి సేంద్రియ సాగు చెయ్యాలని ప్రభుత్వాలు, అధికారులు చెబుతున్న వాటికీ కావలసిన స్టాల్ , స్టోరేజ్ మెదక్ పట్టణ కేంద్రంలో లేక పోవ ట o ఇ బ్బందిక ర మే అన్నారు. ఆయన మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీలో పత్రిక రంగంలో పోస్ట్ గ్రాడ్యువేషన్ పూర్తి చేసి కొన్నిదినపత్రికలో పని చేసి ప్రస్తుతం సేంద్రియ సాగుకు సిద్ధమై తన అర ఎకరంలో ఎటువంటి క్రిమిసంహారక మందులు వడకుండా బయో ఆర్గానిక్ ఎరువులతో ఎంతో శ్రమిస్తూ పంటలు పండిస్తున్నడు పండిన పంటకు స్టాల్ లేకపోతే ఎక్కడ విక్రయించాలి అనేది ఇక్కడ ప్రశ్న ..? జిల్లా వ్యవసాయాధికారులు సేంద్రియ పద్ధతిలో పంటలు పండించాలి అని చెపుతున్న వాటికీ మార్గం లేకపోయే, ఈ తరుణంలో రైతు పండించిన కూరగాయాలనీ స్టోర్ కి పంపక పోతే రైతు నష్టమే అన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ జిల్లా కలెక్టర్, జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండ సురేఖ, ప్రభుత్వయంత్రాంగ తగు అలోచాన చేసి సేంద్రియ సాగుకి కి స్టోర్ ఎర్పాటు కై తగు చర్యలు తీసుకోవాలని రైతు శ్రీనివాస్ తెలిపారు.

# శివంపేటలో మోడల్ హౌస్‌కు స్థల పరిశీలన



**శివంపేట్, జనవరి 18 (సిరి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేదలకు నిర్మించే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా మండల కేంద్రమైన శివ్వంపేటలోని రైతు వేదిక సమీపంలో మోడల్ హౌస్ ను నిర్మించడం జరుగుతుందని ఎంపీడీఓ నాగేశ్వర్ గుప్తా తెలిపారు. శనివారం మోడల్ హౌస్ కు కేటాయించిన స్థలాన్ని హౌసింగ్ పీడీ మాణిక్యం, హౌసింగ్ డీఈఈ సంజీవ్ రెడ్డిలు పరిశీలించారు. త్వరలోనే మోడల్ హౌస్ నిర్మాణ పనులు ప్రారంభించి పూర్తి చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమాదేవి తదితరులు ఉన్నారు.

# సాగుకు అనువైన భూమి ఉన్న రైతులందరికీ భరోసా

### సర్వేను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి



**రామాయంపేట, జనవరి 18 (సిరి న్యూస్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా కార్యక్రమం సంబంధించిన సర్వే ఈనెల 16 నుండి 20 వరకు అన్ని గ్రామాల్లో వ్యవసాయ, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో పర్యటన చేసి వ్యవసాయ యోగ్యం కానటువంటి భూములను గుర్తించి ఉన్నతాధికారులకు పంపించడం జరుగుతుందని వీటి ఆధారంగా సాగుకు యోగ్యమైనటువంటి భూమి కలిగిన రైతులందరికీ రైతు భరోసా అందే అవకాశం ఉందని జిల్లా వ్యవసాయ అధికారి విన్సెంట్ వినయ్ పేర్కొన్నారు క్షేత్రస్థాయిలో జరుగుతున్నటువంటి సర్వే వివరాలను పరిశీలించడానికి ఈరోజు రామాయంపేట మండలం శివాయపల్లి గ్రామాధి సందర్శించారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ నిజాంపేట వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి మరియు వ్యవసాయ విస్తీర్ణ అధికారి సాయి కృష్ణ మరియు రెవెన్యూ సిబ్బంది ఇతర రైతులు పాల్గొన్నారు.

# ఉస్మాన్ నగర్ రైతుల సమస్య పరిష్కారానికి కృషి



ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి రామచంద్రపురం, జనవరి 18 సిరి న్యూస్ః తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్ నగర్ రేడియల్ రోడ్డులో భూమిని కోల్పోతున్న రైతులకు మెరుగైన నష్టపరిహారం అందించేందుకు కృషి చేస్తున్నామని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం ఉస్మాన్ నగర్ వార్డు కార్యాలయంలో రైతులు, హెచ్ఎండిఏ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రైతులు తమ ఎదుర్కొంటున్న సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. పరిహారం అందిస్తే భూమిని ఇచ్చేందుకు ఎటువంటి అభ్యంతరం లేదని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. శర వేగంగా అభివృద్ధి చెందుతున్న తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో ఉస్మాన్ నగర్ నుండి వట్టినాగులపల్లి వరకు నిరూపించిన రేడియల్ రోడ్డు అత్యంత కీలకమని తెలిపారు. ఉస్మాన్ నగర్ పరిధిలో కొంతమంది రైతులు భూమి ఇవ్వకపోవడం మూలంగా రోడ్డు పనులు నిలిచిపోయాయని తెలిపారు. భూమి కోల్పోతున్న ప్రతి రైతుకు ప్రభుత్వంతో చర్చించి మెరుగైన టిడిఆర్ అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు స్పందించిన రైతులు భూములు అందించేందుకు సమ్మతించారు. రైతులను కాపాడుకునే పూర్తి బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో హెచ్ఎండిఏ ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్ రెడ్డి, స్థానిక నాయకులు చిట్టి ఉమేష్, పర్సా శ్యామ్ రావు, రైతులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి

**▪ గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్**



**గజ్వేల్ జనవరి 18 (సిరి న్యూస్) :** అర్హులైన లబ్దిదారులందరికీ రేషన్ కార్డులు అందించాలని ప్రజాపాలనలో స్వీకరించిన అప్లికేషన్లలో కేవలం 30 శాతం మందిని మాత్రమే లబ్దిదారులుగా గుర్తించి మిగిలిన వారికి మొండి చెయ్యి చూపడం సరికాదని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ నాయకుల,ప్రభుత్వ పెద్దల మాటలు కోటలు దాటేటట్లు ఉంటే అమలులో మాత్రం చేతలు గడప దాటని తీరుగానే ఉన్నాయన్నారు. ఎన్ని లక్షల మందికైనా ఎటువంటి కోతలు లేకుండా రేషన్ కార్డులు ఇస్తామని ప్రభుత్వ పెద్దలు ప్రకటించినప్పటికీ లక్షలాది మంది అప్లయ్ చేసుకోగా గ్రామ సభల్లో ప్రదర్శించాలని అప్లయ్ చేసిన దరఖాస్తు దారుల్లో 30 నుంచి 40 శాతం మందిని కూడా లబ్దిదారులుగా గుర్తించలేదని అన్నారు. గ్రామసభల్లో నిర్ణయం చేయాల్సిన లబ్దిదారుల జాబితాను ప్రభుత్వమే గ్రామాలకు పంపడం సరికాదన్నారు. రైతు భరోసాలో కోతలు పెట్టడం,జీరో కరెంట్ బిల్లుల విషయంలో, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ విషయంలో,ఇందిరమ్మ భరోసాలో ఉపాధి కూలీల విషయంలో కోతలు పెట్టడం, ఋణ మాఫీ విషయంలో సగం మందికి కూడా మాఫీ చేయకుండానే మాఫీ జరిగిపోయిందని చెప్పడం, అర గ్యారంటీని అమలు చేసి ఆరు గ్యారంటీలు అమలు చేశామని అబద్దాలు ప్రచారం చేయడం ఈ ప్రభుత్వానికి అలవాటుగా మారి పోయిందన్నారు.గ్రామాలకు పంపిన రేషన్ కార్డు లబ్దిదారుల జాబితాలో పేర్లు రాని వారిలో ఆందోళన పెరుగుతుందని ప్రభుత్వం వెంటనే స్పందించి మిగితా లబ్దిదారుల విషయంలో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన లబ్దిదారులందరికి రేషన్ కార్డులతో పాటు అన్ని సంక్షేమ పథకాలను ఎలాంటి కోతలు లేకుండా సాకులు చూపకుండా అందరికీ వర్తింప చేయాలని లేని పక్షంలో అర్హులైన లబ్దిదారులందరిని ఏకం చేసి ప్రభుత్వ కార్యాలయాల ముందు నిరసన తెలపాల్సి వస్తుందని హెచ్చరించారు.

# అందరి సహకారంతోనే తెల్లాపూర్ అభివృద్ధి

**చైర్మన్ లలితా సోమిరెడ్డి**



**రామచంద్రపురం, జనవరి 18 సిరి న్యూస్ :** అందరి సహకారంతోనే ఐదేళ్లలో తెల్లాపూర్ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపామని చైర్ పర్సన్ లలితా సోమిరెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ కార్యవర్గ చివరి కౌన్సిల్ సమావేశాన్ని కమీషనర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డులోని సమస్యలపై చైర్మన్, సభ్యులు అధికారులతో చర్చించారు. అనంతరం వివిధ అభివృద్ధి పనులకు గాను రూ. 142 కోట్ల 84 లక్షల మున్సిపల్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ లలిత మాట్లాడుతూ ఈనెల 26 తో పాలకవర్గం పదవీకాలం ముగిస్తుందని, ఈ ఐదేళ్లు తెల్లాపూర్ అభివృద్ధికి సహకరించిన అధికారులకు, సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కొత్తగా ప్రతిపాధించిన బడ్జెట్ ప్రకారం బీటీ, సీసీ రోడ్లు, పార్కుల అభివృద్ధి, విద్యుత్ సరఫరా పనులు, స్మశాన వాటికలలో మౌళిక సౌకర్యాలు, సీసీ కెమెరాల ఏర్పాటు తదితర వర్కులు చేపట్టనున్నట్లు తెలిపారు. వీలైనంత త్వరగా టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులను ప్రారంభించాలని ఆమె అధికారులను కోరారు. ఇప్పటికే పూర్తైన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు కూడా చేయాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి రావాలని అప్పుడే మన ప్రాంతాలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాములు గౌడ్, డీఈఈ వెంకటరమణ, ఏఈ మౌనిక, ఏఓ కృష్ణయ్య, మేనేజర్ అఖిల్, ఆర్ఓ వెంకటరామయ్య, ఇతర అధికారులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# మహారాజ్‌ను కలిసిన మైత్రి ఫౌండేషన్ సభ్యులు



**గుమ్మడిదల, జనవరి 18 సిరి న్యూస్ :** ప్రయాగరాజ్ మహా కుంభమేళకు తెలంగాణ రాష్ట్ర సాధుసంతుల ప్రతినిధిగా సంత్ శ్రీ సంగ్రామ్ మహారాజ్ నియమించినందున మైత్రి ఫౌండేషన్ చైర్మన్ చెన్నంశెట్టి ఉదయకుమార్ శనివారం కలిసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు.సంత్ శ్రీ సంగ్రామ్ మహారాజ్ గారిని కొండాపూర్ హనుమాన్ మందిర్ ఆశ్రమంలో విశ్వహిందూ పరిషత్ మెదక్ విభాగ కార్యదర్శి సుభాష్ జాదవ్ మరియు మైత్రి ఫౌండేషన్ చైర్మన్ చెన్నంశెట్టి ఉదయ్ కుమార్ వారిని కలసి శుభాకాంక్షలు తెలిపి ఆశీస్సులను తీసుకున్నారు.

# నేటి నుంచి చాముండేశ్వరి ఆలయ 42వ వార్షికోత్సవాలు



చిలిపిచేడ్ జనవరి 18 (సిరి న్యూస్)మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండలం చిట్కూల్ గ్రామ శివారులో గల మంజీరా నది తీరాన వెలసిన శ్రీచాముండేశ్వరి దేవి ఆలయ 42వ వార్షికోత్సవాలు ఆదివారం నుంచి మంగళవారం వరకు మూడు రోజులపాటు నిర్వహించడానికి ఆలయాన్ని, ఆలయ పరిసరాలను సిబ్బంది సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. అమ్మవారికి మూడు రోజులపాటు సంపూర్ణ మహాజలాభిషేకం, పారాయణాలు, జపాలు, మహాపూజ, మహానివేదన, హారతి, తీర్థప్రసాద వితరణలు, మహా చండీ పారాయణం కలశ స్థాపన అఖండ దీపారాధనలతోపాటు శ్రీ చాముండేశ్వరి సహస్రనామార్చనలు జరుపబడునని శ్రీ చాముండేశ్వరి దేవి సేవ సమితి సభ్యుడు శోభన్, ప్రధాన పూజారి ప్రభాకర్ శర్మ పూజారులు సుదర్శన శర్మ మోతిలాల్ శర్మలు తెలియజేశారు ఆలయ వార్షికోత్సవానికి భక్తులందరూ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నారాయణఖేడ్ జనవరి 18 (సిరి న్యూస్)నారాయణఖేడ్ నియోజకవర్గం పరిధిలోని మనుర్ మండలం శెల్గిర తండ నివాసి మెగవత్ లక్ష్మణ్ కు సీఎంఆర్ఎఫ్ రూ.18.500 ల చెక్కును డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, ఆదేశాల మేరకు లబ్ధిదారులకు అందించిన పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి.ఈ కార్యక్రమంలో వారితోపాటు భోజిరెడ్డి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, వెంకట్ రెడ్డి, అర్జున్ మాజీ ఎంపీటీసీ,తదితరులు పాల్గొన్నారు.

# వెటర్నరీ డాక్టర్ గా పర్వీన్ ఫాతిమా



**కౌడిపల్లి, జనవరి 18( సిరి న్యూస్ ):**కౌడిపల్లి ఇంచార్జ్ వెటర్నరీ డాక్టర్ గా పర్వీన్ ఫాతిమా శనివారం మండల కేంద్రం కౌడిపల్లి వెటర్నరీ ఆసుపత్రిలో బాధ్యతలు చేపట్టారు పర్వీన్ ఫాతిమా చేగుంట మండలం నుండి కౌడిపల్లి కి బదిలీపై వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహించిన డాక్టర్ రాజు బదిలీపై అల్లాదుర్గం వెళ్లారు.

# కరెంట్ షాక్ తో అన్నను చంపిన తమ్ముడు

- నాను తండాలో ఘటన
- నిందితుడు అరెస్ట్, రిమాండ్



**శివంపేట, జనవరి 18(సిరి న్యూస్):** అనుబంధాలు మంట కలుస్తున్నాయి.. ఆప్యాయతలకు అర్థమే మారిపోతుంది... కుటుంబంలో చెలరేగిన కలహాలు ప్రాణాలు తీసే స్థాయికి చేరుతున్నాయి.. గొడవల కారణంగా సొంత అన్నని విద్యుత్ షాక్ తో హతమార్చిన తమ్ముడి ఉదంతం వెలుగులోకి వచ్చింది.. ఈ ఘటన శివంపేట మండలం నాను తండాలో జరిగింది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి... మెదక్ జిల్లా శివంపేట మండలంలో బిక్య తండా గ్రామ పంచాయతీ పరిధిలోని నాను తండాకు చెందిన చందర్‌కు శంకర్, గోపి ఇద్దరు కుమారులు. శంకర్‌కు వివాహం జరుగగా భార్యతో గొడవ పడి వదిలేశాడు. చిన్న కొడుకు గోపి గతంలో ద్విచక్ర వాహనాల చోరీలో చర్లపల్లి జైలుకు సైతం వెళ్లాడు. అయితే అన్నదమ్ముల మధ్య కుటుంబ గొడవలు జరిగేవని తెలిపారు. ఈ నేపథ్యంలో శంకర్ మరో మహిళను వివాహం చేసుకోగా ఆమెతో గోపి చనువుగా ఉంటున్నాడన్న నెపంతో ఇద్దరి మధ్య గొడవలు జరిగేవని స్థానికులు తెలిపినట్లు పోలీసులు తెలిపారు. అయితే మద్యానికి అలవాటుపడిన శంకర్ శుక్రవారం రాత్రి గోపితో గొడవ పడగా రాత్రి మద్యం సేవించి పడుకున్నఅన్న శంకర్ కాలికి, చేతికి గోపి విద్యుత్ వైర్లు తగిలించి షాక్ పెట్టి పారిపోయాడు. శంకర్ బిగరగా అరవడంతో తండావాసులు వచ్చేసరికే చనిపోయాడు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలన చేశారు. కాగా ఫిర్యాదు అందిన 8 గంటలలోపే నిదితుని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తూప్రాన్ సీఐ రంగా కృష్ణ, శివంపేట ఎస్సై మధుకర్ రెడ్డి తెలిపారు. నిందితుడు గోపిపై దుండిగల్ పోలీస్ స్టేషన్లో గంజాయి కేసు నమోదైనట్టు తెలిపారు. కొన్ని రోజుల ముందు జైలు నుంచి గోపి విడుదలైనట్లు తెలిపారు.

# బీభత్సం సృష్టించిన కోతుల సమూహం

- కోతుల దాడిలో ఒక వ్యక్తికి తీవ్రంగా గాయాలు



**చిలిపిచేడ్ జనవరి 18 (సిరి న్యూస్)** చిలిపిచేడ్ మండలంలోని ఫైజాబాద్ గ్రామంలో కోతుల సమూహం బీభత్సాన్ని సృష్టించాయి. ఫైజాబాద్ గ్రామానికి చెందిన వంజరీ బుచ్చయ్య పై శనివారం ఉదయం బుచ్చయ్య పశువుల పాకలో పాలు పితకడానికి వెళ్ళాడు పశువుల పాకలో గేదె పిల్లను కట్టేస్తుండగా ఒంటరిగా ఉన్న బుచ్చయ్య పైకోతుల సమూహం ఒకసారిగా దాడి చేయడంతో బుచ్చయ్యకు తీవ్ర గాయాలయ్యాయి రెండు చేతులకు గాయం కాగ స్థానికులు ఘటన స్థలానికి చేరుకొని కోతులను వెంబడించడంతో పెద్ద ప్రమాదం తప్పింది గతంలో ఇదే తరహాలో కోతుల దాడిలో అనేకమందికి గాయాలు కాగ గ్రామ పంచాయతీ, సంబంధించిన అధికారులు వాటి పై తగు చర్య తీసుకోగలరని గ్రామస్థులు కోరారు. కోతుల దాడిలో తీవ్ర గాయాలైన బుచ్చయ్యను జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# అర్హులందరికీ పథకాలు అందిస్తాం!

- ఇది నిరంతర ప్రక్రియ
- లబ్ధిదారులు ఆందోళన చెందవద్దు
- వీడియో కాన్ఫరెన్స్లో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి, తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి



**మెదక్ / సంగారెడ్డి, జనవరి 18 (సిరి న్యూస్):** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తామని, ఇదొక నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సమాచార పౌర సరఫరాల శాఖ, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, జౌళి, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం హైదరాబాద్ నుండి నూతన రేషన్ కార్డులు జారీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాలపై రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీఎస్ శాంతి కుమారిలతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన చిట్ట చివరి వ్యక్తికి పథకాలు అందచేయు కార్యక్రమం కొనసాగుతూనే వుంటుందని, ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల జాభితాలో పేర్లు రాని వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కుల, సామాజిక, ఆర్థిక సర్వే, పాత రేషన్ కార్డుల ఆధారంగా పేర్లు నమోదు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. వీటిల్లో ఎవరైనా పేర్లు రాని వారుంటే ఈ నెల 21వ తేది నుండి జరిగే గ్రామ సభలలో దరఖాస్తు చేసుకోవాలని మంత్రులు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి పథకాలు అందజేస్తామని, ఇప్పుడు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారు స్పష్టం చేశారు. రాష్ట్రంలో అర్హులైన అందరికి రేషన్ కార్డులు అందజేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని మంత్రులు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, హౌసింగ్ పీడీ మాణిక్యం, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, పౌర సరఫరాల అధికారి సురేష్ రెడ్డి పాల్గొనగా, సంగారెడ్డి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, జెడ్పి సీఈఓ జానకి రెడ్డి, డి ఏ ఓ శివప్రసాద్, డిపిఓ సాయి బాబా, హౌసింగ్ పీడీ చలపతిరావు, డిసియస్ఓ శ్రీనివాస్ రెడ్డి, సంగారెడ్డి ఆర్డీఓ రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కూలిన ఇంటి స్లాబ్.. తప్పిన పెను ప్రమాదం..





**రామయంపేట జనవరి 18 (సిరి న్యూస్)** మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని గోల్పర్తి గ్రామంలో శనివారం తెల్లవారుజామున కుటుంబ సభ్యులు నిద్రిస్తుండగా స్లాబ్ పై కప్పు కూలింది. పెను ప్రమాదం తప్పింది. గోల్పర్తి గ్రామానికి చెందిన బొమ్మగారి బాబు గత రెండు సంవత్సరాల క్రితం హెచ్పీ గ్యాస్ లో ఆటో డ్రైవర్ గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు.అదే తరుణంలో పని నిమిత్తం రామాయంపేటకు బైక్ పై భార్య భర్తలు వెళుతుండగా ప్రమాదవశాత్తు గత రెండు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాల పాలయ్యాడు. దాంతో ఆయన కోమాలోకి వెళ్లి పూర్తిగా మతిస్థిమితం కోల్పోయాడు.దాంతో హైదరాబాదులోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో మూడు లక్షలు ఖర్చు చేసుకొని భర్తను చూపించుకుంది.అటు భూమి లేక కూలి పని చేస్తోంది.చేసేదేమీ లేక దాంతో ఉన్న ఆటో బైక్ ను అమ్ముకొని అప్పులు తీర్చింది.భర్త పని చేయలేక కుటుంబం బతుకు బండి భారంగా మారిందని తెలిపారు.కుటుంబంలో అతని భార్య స్వప్న బీడీలు చేస్తూ కూలీ పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తుంది.దాంతో కుటుంబం గడుస్తూ ముందుకు వెళుతున్న తరుణంలో శనివారం తెల్లవారుజామున ఇల్లు పై కప్పు ఒక్కసారిగా కూలిపోయిందని.మరోపక్క ఇద్దరు పిల్లలు ఉండి ఇల్లు కూలిపోయి మేము ఎక్కడ ఉండాలంటూ బోరుమని విలపిస్తూ తెలిపింది.ఇప్పటికైనా అధికారులు స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని తన కుటుంబానికి ఇల్లు కట్టుకోవడానికి ఆర్థిక సాయం అందించాలని ఆమె పిల్లలు వేడుకుంటున్నారు.

# దరఖాస్తుల ఆహ్వానం

**సంగారెడ్డి, జనవరి 18 (సిరి న్యూస్ ):** తెలంగాణ వైద్య విధాన పరిషత్ సంగారెడ్డి జిల్లా నందు కలిగిన ఆసుపత్రిలో నెలకు ఒక లక్ష రూపాయల జీతం కాంట్రాక్టు ప్రాతిపదికన పని చేయుటకు క్రింది తెలిపిన పీజీ, డిప్లమా స్పెషాలిటీ కలిగిన వైద్య అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వైద్య విధాన పరిషత్ సూపరింటెంట్ డాక్టర్ సంగారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏరియా ఆసుపత్రి -పటాన్చెరువు, ఏరియా ఆసుపత్రి - జహీరాబాద్ - ఏరియా ఆసుపత్రి - జోగిపేట, ఏరియా ఆసుపత్రి-నారాయణ్ ఖేడ్ ఆసుపత్రులలో వైద్య విద్యలో పీజీ, డిప్లమా స్పెషాలిటీ కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు తేదీ 22 జనవరి 2015 నుండి తేదీ 25 జనవరి 2025 వరకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం నాలుగు గంటలకు మధ్య పొందగలరని , దరఖాస్తులు సమర్పించుటకు ఆఖరి తేదీ 27 జనవరి 2025 సాయంత్రం 5 గంటల వరకు జిల్లా వైద్య విధాన పరిషత్ కార్యాలయములో సమర్పిచాలని సూపర్డెంట్ డాక్టర్ సంగారెడ్డి తెలిపారు.

# ప్రజల కోసం పనిచేసే ప్రజా ప్రభుత్వం

- సంక్షేమ పథకాలలో ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేదు
- పేదింటి మహిళలకు కళ్యాణలక్ష్మీ వరం
- ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ
- వడియారంలో కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ చేసిన మంత్రి
- 91 మంది లబ్దిదారులకు రూ.91లక్షలు పంపిణీ

**చేగుంట, జనవరి 18(సిరిన్యూస్)** కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ పథకాలు పేదింటి మహిళలకు వరంలాంటిదని, ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వానిదని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. మెదక్ జిల్లా దుబ్బాక నియోజకవర్గం చేగుంట మండలం వడియారం గ్రామంలోని గోల్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, చేగుంట తహసిల్దార్, సంబంధిత ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రభుత్వ అధికారులతో కలిసి కళ్యాణలక్ష్మీ, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం 33 కెవి విద్యుత్ ఉప కేంద్రాన్నిమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కళ్యాణలక్ష్మీ, షాది ముబారక్ పథకం పేదింటి ఆడపిల్లల పాలిట వరంగా భావించాలని, ఒక ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమాలను ప్రభుత్వాలు మారినప్పుడు ఆ పథకాలను కొనసాగిస్తుంది అంటే అది మంచి పథకంగా భావించాలని అన్నారు. స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్, రైతు రుణమాఫీ కార్యక్రమాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ పథకాలను తర్వాతి ప్రభుత్వాలు కూడా అమలు చేశాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కళ్యాణ లక్ష్మి పథకాన్ని కొనసాగిస్తూ చెక్కులను ఇస్తుందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నాలుగు పథకాలు 26 నుండి అమలు అవుతాయని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం గ్రామగ్రామాన అధికారులు తిరుగుతున్నారని రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఈ నాలుగు సంక్షేమ పథకాలు ప్రభుత్వం ప్రజల్లోకి తీసుకొని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రైతు భరోసా సంవత్సరానికి 12 వేల రూపాయలు రెండు విడతలు ఇవ్వడం జరుగుతుందన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పేదవారికి కళ్యాణ లక్ష్మి గొప్ప వరం అన్నారు. గత ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టింది. ఇప్పటి ప్రభుత్వం కూడా దాని నిర్వహిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రి చేగుంట మండలం గొల్లపల్లి గ్రామంలో రూ.2.16 కోట్లతో నిర్మించిన 33 కెవి విద్యుత్ ఉప కేంద్రాన్నిప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, ట్రాన్స్‌కో ఎస్.ఈ శంకర్, ఏ.డి.ఈ శృతీ, సంబంధిత ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



### మంత్రి సమక్షంలోనే ప్రొటోకాల్ వివాదం...

వడియారంలో ఏర్పాటు చేసిన మంత్రి కొండా సురేఖ కార్యక్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య ప్రొటోకాల్ వివాదం చెలరేగింది. వేదికపై దుబ్బాక కాంగ్రెస్ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి కూర్చోవడంతో దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి సహకారంతో నిధులు తీసుకువస్తుంటే ఎమ్మెల్యే చిల్లర రాజకీయాలు చేయడం తగదన్నారు. దీంతో ఇరు పార్టీల కార్యకర్తల మధ్య వాగ్వివాదం, నినాదాలు మారుమ్రోగాయి. ఒకదశలో తోపులాట జరగడంతో వెంటనే స్పందించిన పోలీసులు ఇరువర్గాలను శాంతింపజేశారు.



# తప్పులు లేకుండా జాబితా ఇవ్వాలి

- ఈనెల 20లోగా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలి..
- రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి /గుమ్మడిదల, జనవరి 18 ( సిరి న్యూస్ )** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ది చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను కలెక్టర్ క్రాంతి వల్లూరు శనివారం పరిశీలించారు. గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామంలో సర్వే బృందం క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్న తీరును తనిఖీ చేశారు. వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంభిస్తున్న విధానాలను, సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ పరిశీలించారు. క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా సేకరించిన వివరాలను రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలని కలెక్టర్ సర్వే సిబ్బందినీ ఆదేశించారు. త్వరితగతిన ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని, తప్పిదాలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా లబ్దిదారుల జాబితా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఫీల్డ్ వెరిఫికేషన్ కొనసాగుతోందని తెలిపారు. ముఖ్యంగా రైతు భరోసా పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతుకు లబ్ది చేకూర్చేందుకు వీలుగా సాగుకు యోగ్య మైన భూములను సర్వే నెంబర్ల వారీగా క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా నిర్ధారించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా ఆహార భద్రతా కార్డులను అర్హత కలిగిన కుటుంబాలకు అందించేందుకు వీలుగా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అధికార బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్నాయని తెలిపారు. ఈ నెల 20వ తేదీ నాటికి ఆయా పథకాల కింద అర్హులైన వారి జాబితాలను రూపొందించి, 21 నుండి 24వ తేదీ వరకు ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మండల స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో నిర్వహించనున్న గ్రామ సభలలో వాటిని ప్రవేశపెట్టి చదివి వినిపించడం జరుగుతుందన్నారు. గ్రామ సభ ఆమోదం మేరకు లబ్దిదారుల వివరాలను సంబంధిత పోర్టల్ లో నమోదు చేస్తామన్నారు. ఈ నెల 26 వ తేదీన ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలుకు శ్రీకారం చుట్టి లబ్దిదారులకు ప్రయోజనం చేకూర్చనుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట సంగారెడ్డి రెవిన్యూ డివిజన్ అధికారి. రవీందర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి అఖిలేష్ రెడ్డి, తహసీల్దార్ గంగాభవాని, ఎంపీడీఓ.ఉమాదేవి, ఏ ఓ శ్రీవివాస్. డి, టి కరుణాకర్ రావు. ఆర్ ఐ . శ్రీనివాస్ రెడ్డి. మండల సర్వే అధికారులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# గంటల వ్యవధిలోనే కేసు చేధించిన పోలీసులు

- తల్లి చెంతకు చేరిన అదృశ్యమైన బాలిక
- ఇన్స్పెక్టర్ సైదా, పోలీస్ సిబ్బందిని అభినందించిన సిపి అనురాధ

**గజ్వేల్ జనవరి 18 (సిరి న్యూస్) :** అదృశ్యమైన బాలికను గజ్వేల్ పోలీసులు రెండు గంటల వ్యవధిలోనే వెతికి పట్టుకొని తల్లికి అప్పగించారు. గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా తెలిపిన వివరాల ప్రకారం గజ్వేల్ పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ వెనకాల నివాసం ఉండే మోతే మైసమ్మ అనే వివాహిత కుమార్తె మోతే పున్నమ్మ ( 3 ) శుక్రవారం రోజు సాయంత్రం గజ్వేల్ వచ్చి తప్పిపోయింది. మైసమ్మ గజ్వేల్ లో ఎంత వెతికినా తన కూతురు ఆచూకీ లభించలేదు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి సుమారు 10 గంటల ప్రాంతంలో గజ్వేల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. గజ్వేల్ సిఐ సైదా పోలీస్ సిబ్బంది వెంకటేష్, నరేందర్, కృష్ణ, రాజు గ్రూపులుగా ఏర్పడి ఐఓసీ చుట్టు ప్రక్కల ఏర్పాటుచేసిన సీసీటీవీ కెమెరాల్లో వెతికి రాత్రి సుమారుగా 12 గంటల ప్రాంతంలో తప్పిపోయిన బాలికను గుర్తించి తల్లిదండ్రులకు క్షేమంగా అప్పగించడం జరిగింది. ఫిర్యాదు రాగానే వెంటనే స్పందించిన గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా, పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అనురాధ, గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి అభినందించారు.



Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.